ప్రజాశక్తి
శుక్రవారం 3 జనవరి, 2025
5
శ్రీకాకుళం

జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు జ్యోస్మిత్ ఎంపిక

జ్యోస్మిత్

శ్రీకాకుళం: పాఠశాల క్రీడా సమాఖ్య జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు జ్యోస్మిత్ ఎంపికైనట్లు శ్రీకాకుళం ఎస్‌జిఎఫ్ కార్యదర్శి బి.వి రమణ తెలిపారు. ఇటీవల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వేదికగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ క్రికెట్ పోటీల్లో తుంగాన జ్యోస్మిత్ (ఆర్‌సిఎం సెయింట్ జాన్స్ పాఠశాల) ఉత్తమ ప్రతిభ కార్యదర్శి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. ఢిల్లీ వేదికగా నిర్వహించనున్న పోటీల్లో జ్యోస్మిత్, ఆంధ్రప్రదేశ్ పాఠశాల క్రీడా సమాఖ్య జట్టు తరుపున శ్రీకాకుళం నుంచి పాల్గొనున్నాడు. ఈ సందర్భంగా క్రీడాకారుడిని జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వి రమణ, ఎం.సాంబమూర్తి అభినందించారు.

ఇంటర్ విద్యార్థులకు 'మధ్యాహ్న భోజనం'

- రేపట్నుంచి 38 కళాశాలల్లో అమలు
- 11,028 మందికి ప్రయోజనం
- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు



తమకు మధ్యాహ్న భోజన పథకం ఎప్పుడు అమలు చేస్తుందా అని ఎదురుచూస్తున్న ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈనెల నాలుగో తేదీ నుంచి అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. వాస్తవానికి ఈనెల ఒకటో తేదీ నుంచే అమలు చేస్తామని ఉత్తర్వులు వెలువరించినా ఏర్పాట్లు పూర్తి కాకపోవడంతో, ఆ రోజుకు మార్చాల్సి వచ్చింది. కళాశాల విద్యార్థులకు అమలు చేయనున్న భోజన ఏర్పాట్లపై ప్రభుత్వం గత నెలలోనే మార్గదర్శకాలను వెలువరించింది. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా జిల్లా అధికారులు అన్నిరకాల ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, పలాస

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు గత నెల 31న ప్రభుత్వం జిఒ నంబరు 40ను విడుదల చేసింది. 2014-19 టిడిపి ప్రభుత్వ హయాంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం అమ్మఒడి అమలు చేస్తున్నామనే సాకుతో ఆ పథకాన్ని రద్దు చేసింది. ఎన్నికల ప్రచారంలో ఈ పథకాన్ని అమలు చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీనిచ్చిన సంగతి తెలిసిందే. అందులో భాగంగానే ఈ పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇంటర్, పాఠశాల విద్యాశాఖ అధికారులకు దీనిపై స్పష్టమైన మార్గదర్శకాలను పంపింది. అందుకనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 38 ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో దీన్ని అమలు చేయనున్నారు. వీటిలో ఉన్న మొత్తం 11,028 మంది విద్యార్థులకు పథకం ద్వారా ప్రయోజనం కలగనుంది. వీరిలో 5,967 మంది ప్రథమ, 5061 ద్వితీయ విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయనున్నారు.

భోజన ఏర్పాట్లు ఇలా...

జిల్లాలో పాఠశాల విద్యార్థులకు ఇప్పటికే మధ్యాహ్న భోజనం అమలవుతోంది. జిల్లాలో ఉన్న 2,561 పాఠశాలల్లో 1,54,774 మందికి విద్యాశాఖ అధికారులు భోజనం అందిస్తున్నారు. డ్వాక్రా సంఘాలకు చెందిన మహిళలను మధ్యాహ్న భోజన కార్మికులుగా నియమించి వారితో ఆహార పదార్థాలను తయారు చేయిస్తున్నారు. ఇప్పుడు వీరితో అదనంగా ఆహార పదార్థాలను తయారు చేయించి, కళాశాలకు సరఫరా చేయనున్నారు. జిల్లాలో 29 కళాశాలలకు సమీపంలో ఉన్న పాఠశాలల ద్వారా అందించనున్నారు. పాఠశాలల్లో తయారైన ఆహార పదార్థాలను విద్యాశాఖ అధికారులు కళాశాలలకు చేర్చనున్నారు. మిగిలిన తొమ్మిది కళాశాలలకు అక్షయ ఫౌండేషన్ అనే సంస్థ ద్వారా భోజన పదార్థాలను సరఫరా చేయనున్నారు.

ఇంటర్ విద్యార్థులకూ అదే మెనూ

పాఠశాలల్లో వండిన ఆహార పదార్థాలనే కళాశాలలకు అందిస్తుండడంతో, అదే మెనూ వారికీ ప్రస్తుతానికి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. వారానికి ఐదుసార్లు గుడ్డు, సోమ, బుధ, శుక్రవారాల్లో చిక్కీ, మంగళ, గురు, శనివారాల్లో రాగి జావ అందించనున్నారు.

రోజువారీ ఆహార పదార్థాల జాబితా

సోమవారం : వేడి పొంగలి, ఉడికించిన గుడ్డు లేదా వెజిటుబుల్ పలావు, కోడి గుడ్డు కూర, వేరుశనగ చిక్కీ
మంగళవారం : పులిహోరా, దొండకాయ చెట్నీ, ఉడికించిన గుడ్డు, రాగి జావ
బుధవారం : వెజిటబుల్ రైస్, బంగాళాదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, చిక్కీ
గురువారం : సాంబారు అన్నం లేదా లెమన్ రైస్, టామాట చెట్నీ, ఉడికించిన గుడ్డు, రాగి జావ
శుక్రవారం : అన్నం, ఆకుకూర, పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ
శనివారం : ఆకుకూరలతో భోజనం, పప్పుచారు, స్వీట్ పొంగలి, రాగి జావ

భోజన పథకం అమలుకు చర్యలు

జిల్లాలో అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈనెల నాలుగో తేదీ నుంచి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భోజన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాం.

- శివ్వాల తవిటినాయుడు,
జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి (డివిఇఒ)

వినతిపత్రం అందజేస్తున్న కార్మిక, రైతుసంఘాల నాయకులు, కార్మికులు

ఛార్టర్ ఆఫ్ డిమాండ్లను నెరవేర్చాలి

ప్రజాశక్తి - మందస

రైస్ మిల్లు, జీడి పరిశ్రమల కార్మికుల ఛార్టర్ ఆఫ్ డిమాండ్లను నెరవేర్చాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, మండల కన్వీనర్ కె.కేశవ రావు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, జీడి రైతుసంఘం జిల్లా కన్వీనర్ టి.అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌పై సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది పొడవునా రైతులను దగా చేస్తున్న రైస్‌మిల్లు యాజమాన్యాలు, కార్మికులు కూలి రేట్లు పెంచాలని కోరినప్పుడు వారికి అన్యాయం జరిగిపోయిందని గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. జీడి పరిశ్రమల యాజమాన్యాలూ రైతులు, కార్మికులను శ్రమదోపిడీ చేస్తున్నాయన్నారు. రెండేళ్లకోసారి చేయాల్సిన అగ్రిమెంట్ కాలపరిమితి పూర్తయి ఆరు నెలలు దాటినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్మిక చట్టాలు అమలు చేయకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నాయని ధ్వజమెత్తారు. కార్మికులకు డిఎ, పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్, గ్రాట్యుటీ, ఇంక్రిమెంట్ వంటి చట్టపరమైన సంక్షేమాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం బస్తా 50 కేజీలు మాత్రమే ఉండేలా చూడాలని, ధాన్యంలో తేమ పేరుతో అదనపు తూకం అరికట్టాలన్నారు. వే బ్రిడ్జి తూకంలో ప్రాంతాల వ్యత్యాసాలను నివారించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ హైమావతికి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో కార్మిక, రైతు సంఘాల నాయకులు కె.హేమారావు చౌదరి, కె.బాలకష్ణ, బి.మల్లేసు, కె.కృష్ణారావు, బి.వెంకటేశం, జి.బాలమ్మ, కె.శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల పనితీరును సిడిపిఒలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ఐసిడిఎస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుల వారీ పనితీరును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఉద్యోగులు సమయ పాలన తప్పనిసరనిగా పాటించాలన్నారు. కేంద్రాలకు సకాలంలో పాలు, గుడ్లు పంపిణీ చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గర్భిణుల్లో, పిల్లలల్లో పోషకాహార లోపం అధికంగా ఉంటుందని, వారికి అందించాల్సిన పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులపై చర్చించిన మరుగుదొడ్లు తాగినీటి సౌకర్యం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ సొంత భవనాల్లో ఉన్న కేంద్రాల్లో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామీణ నీటిపారుదలశాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారుల సమన్వయం చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు తప్పనిసరిగా చేపట్టాలనానరు. సిడిపిఒలు పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాతపట్నం సిడిపిఒపై వస్తున్న ఫిర్యాదులను ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు పరిధిలో ఉద్యోగుల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని, క్షేత్రస్థాయిలో పర్యటనలు లేకుండా, అసలు కార్యాలయానికి రాకుండా ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు గ్రామ, మండల స్థాయిల్లో సమావేశాలు నిర్వహించి అవగహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇంకుడు గుంతలు, ఇతర సామగ్రి పంపిణీ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రోజూ సిడిపిఒ, సూపర్‌వైజర్లు రోజుకో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించాలన్నారు. ఉద్యోగులు, సిబ్బంది అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవలు అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏదైన సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. టిహెచ్ఆర్ నూరు శాతం లబ్ధిదారులకు అందాలన్నారు. మాతా, శిశు మరణాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. సమావేశంలో ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ, సిడిపిఒలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

ప్రజల భాగస్వామ్యంతో రథసప్తమి వేడుకలు

ఎమ్మెల్యే గొండు శంకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర పండగగా తొలిసారి నిర్వహిస్తున్న అరసవల్లి రథసప్తమి వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో పండగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. రథసప్తమి వేడుకల నిర్వహణపై నగరంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో గురువారం అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించే రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి రెండో తేదీన శోభాయాత్రతో వేడుకలు ప్రారంభం కానున్నాయన్నారు. మూడో తేదీన అరసవల్లి ఆలయంలో సౌరయాగం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ జిల్లా చరిత్రతో కూడిన లేజర్ షో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రజలకు వినోదాన్ని పంచేందుకు డచ్ బిల్డింగ్ వద్ద పర్యాటక శాఖ ఆధ్వర్యాన హెలీకాప్టర్ ఏర్పాటు చేస్తామన్నారు. వేడుకల్లో భాగంగా నగర సుందరీకరణకు పురపాలక శాఖ నుంచి ప్రభుత్వం రూ.రెండు కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈనెల పదో తేదీ లోగా దాతల పాసులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాస్‌ల జారీలో ఎక్కడా లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్యూలైన్ల ఏర్పాటుపై దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ఈ వేడుకల్లో జిల్లా సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ నృత్యాలు, కోలాటం వంటివి ఏర్పాటు చేయాలని పలువురు సూచించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏటా వైభవంగా సాగే బ్రహ్మోత్సవాల తరహాలో శోభాయాత్ర ఉండాలని, ఈ వేడుకలపై విస్తృత ప్రచారం కల్పించాలని చెప్పారు. వేడుకల్లో మాజీ సైనికోద్యోగులను సేవల్లో వినియోగించాలని కటకం పూర్ణచంద్రరావు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ఆలయ ఇఒ వై.భద్రాజీ, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసాదరావు, డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్, జెడ్‌పి సిఇఒ శ్రీధర్ రాజా పాల్గొన్నారు.

లీజు రద్దు చేయాలి

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని నివగాం ఆర్‌టిసి కాంప్లెక్స్ లీజు రద్దు చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నివగాంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నివగాం పంచాయతీ కేంద్రంలో ప్రజలు, ప్రయాణికులు సౌకర్యార్థం 1995లో కాంప్లెక్స్ నిర్మించారని అన్నారు. గత ఏడాది ప్రయివేటు వ్యక్తులకు పదేళ్లకు ఆర్‌టిసి ఉన్నతాదికారులకు లీజుకు ఇచ్చారని తెలిపారు. లీజుదారులు ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో ప్రయాణికులు నిల్చొవడానికి వీలు లేకుండా షాపులు నిర్మించారని పేర్కొన్నారు. ఆంధ్రా -ఒడిశా రాష్ట్రాలకు సరిహద్దు గ్రామంలో ప్రజలకు, ప్రయాణికులకు విలువలేకుండా చేయడం దుర్మార్గమన్నారు. కొత్తూరు నుంచి పలాస, పలాస నుంచి మాతల వరకు ఆర్‌టిసి, ప్రయివేటు బస్సు నడుపుతున్నారని అన్నారు. దీంతో రోజూ వందలాది మంది ప్రయాణికులు వస్తూ... వెళ్తూ ఉంటారని అన్నారు. ఇంత రద్దీగా ఉన్న కాంప్లెక్స్‌లో కూర్చోవడానికి, నిల్చొవడానికి వీలు లేకుండా షాపులు నిర్మించడంతో అవస్థలు పడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే గోవిందరావు జోక్యం చేసుకుని విద్యార్థులకు, ప్రయాణికులకు ఉపయోగపడే కాంప్లెక్స్‌లో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజల మద్దతుతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆలవెల్లి రాంబాబు. పూర్ణచంద్ర పట్నాయక్. బి.చిన్నారావు. బూరాడ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నేడు, రేపు మహిళా అభ్యర్థులకు దేహ దారుఢ్య పరీక్షలు

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా మహిళా అభ్యర్థులకు ఈనెల మూడు, నాలుగు తేదీల్లో దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి తెలిపారు. ఎచ్చెర్ల ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసు మైదానంలో నిర్వహిస్తున్న రిక్రూట్‌మెంట్ ప్రక్రియను గురువారం పరిశీలించారు. మహిళా పోలీసు అధికారులు, సిబ్బందికి రిక్రూట్‌మెంట్‌లో నిర్వర్తించాల్సిన విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. మూడో రోజు నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షలో 214 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన మహిళా అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలను మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందితో నిర్వహించనున్నట్లు తెలిపారు. కాల్ లెటర్‌లో తెలిపిన స్కోరు కార్డు, స్టేజ్-1, 2 అప్లికేషన్లతో పాటు అన్ని ధ్రువీకరణ పత్రాలు, జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని చెప్పారు. దేహ దారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వాటి వివరాలు వెరిఫికేషన్ సమయంలో అధికారులకు తెలియజేయాలన్నారు. నోటిఫికేషన్ షెడ్యూల్ మేరకు ఈనెల ఆరో తేదీ నుంచి పురుష అభ్యర్థులు యధావిధిగా నిర్దేశించిన తేదీల్లో హాజరు కావాలని తెలిపారు.

లాంగ్ జంప్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

క్రీడా జ్యోతి వెలిగిస్తున్న విప్ అశోక్

క్రీడలపై పెరుగుతున్న ఆసక్తి

విప్ బెందాళం అశోక్

ప్రజాశక్తి- కవిటి

గతంలో మానసిక ఉల్లాసానికి, శారీరక వికాసానికి ఆటలు ఆడేవారని, ప్రస్తుతం చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహిస్తూ వారిలో ప్రతిభ వెలికితీసే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. జోనల్ స్థాయి క్రీడా గ్రిక్స్ పోటీలను గురువారం కవిటి క్రీడా మైదానంలో ప్రారంభించారు. ముందుగా క్రీడా పతాకాలు ఆవిష్కరించి క్రీడాకారుల వందనాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్రికెట్, టెన్నిస్, చెస్ వంటి క్రీడల్లో యువత కఠోర శిక్షణ పొందుతోందని అన్నారు. తద్వారా వారిలో ఒక జాతీయ అంతర్జాతీయ, క్రీడాకారున్ని వెలికితీసే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు. ఆ కోవలోనే ఇటీవల ఓ గుకేష్, ఓ నితీష్ కుమార్‌రెడ్డి వంటి వారు తమ ప్రతిభతో సత్తా చాటారని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని క్రీడాకారులు ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.మురళీమోహన్, ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, నాయకులు బెందాళం రమేష్, ఆరింగి మధు, బెందాళం తిరుమల, ఆరింగి త్రివిక్రమరావు, రంగా రౌలో, పొల్లాయి లక్ష్మణమూర్తి, ఎస్ఎంసి చైర్మన్ మోహనరావు, రాష్ట్ర టెన్నికాయిట్ సెక్రటరీ తవిటయ్య, రాష్ట్ర అథ్లెటిక్స్ టెక్నికల్ అఫీషియల్ హరిబాబు, జాబ్‌వన్ వ్యాయామ ఉపాధ్యాయుల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఎంఇఒలు ధనుంజయ మజ్జి, చిట్టిబాబు, హెచ్ఎం మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

107 డీలరు పోస్టులకు దరఖాస్తులు

- ఫిబ్రవరి ఐదో తేదీన పరీక్ష
- ఆర్‌డిఒ కె.సాయి ప్రత్యూష

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో ఖాళీగా ఉన్న 107 డీలరు పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆర్‌డిఒ కె.సాయి ప్రత్యూష తెలిపారు. నగరంలోని ఆర్‌డిఒ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పోస్టుల కోసం ఈనెల 23వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో వచ్చే నెల ఐదో తేదీన పరీక్ష ఉంటుందని చెప్పారు. శ్రీకాకుళం ఆర్‌డిఒ కార్యాలయంలో ఫిబ్రవరి 9న ఇంటర్వ్యూ ఉంటుందని వెల్లడించారు. రాతపరీక్ష ఇంటర్వ్యూ చౌకధరల దుకాణాల్లో నిర్వహించే రికార్డులు, ఈ-పోస్, ఎండియు తదితర అంశాలపై పరీక్ష ఉంటుందన్నారు. ఇంటర్వ్యూ వంద మార్కులకు ఉంటుందన్నారు. ఇంటర్ ఉత్తీర్ణత చెంది 18 ఏళ్ల నుంచి 40 ఏళ్ల మధ్య వయసు ఉండాలన్నారు. చౌకధరల దుకాణం ఉన్న గ్రామ పంచాయతీ గానీ మున్సిపల్ పరిధిలోనే అభ్యర్థి నివసిస్తూ ఉండాలని చెప్పారు. వికలాంగ అభ్యర్థి అయితే చౌక ధరల దుకాణం ఉన్న మండలంలో ఏదేని గ్రామంలో నివాసి అయి ఉండొచ్చన్నారు.

దట్టంగా కురుస్తున్న పొగమంచు

కమ్మేసిన పొగమంచు

కవిటి: గత మూడు రోజులుగా మండలంలో కురుస్తున్న పొగ మంచు ఉద్యానవన పంటలపై పగ పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 8 గంటల వరకు దట్టంగా కురుస్తున్న పొగమంచుకు రైతులు, స్థానికులు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఈ పొగమంచుతో జీడి, మామిడి పంటలకు టీ దోమ, బూజు తెగులు వంటివి వ్యాధులు వ్యాపించి నష్టపరిచే ప్రమాదం ఉందని ఉద్యానవనశాఖ అధికారి మాధవీలత తెలిపారు. ఒకటి రెండు రోజులైతే ఇబ్బందిలేదని, ఇదే పరిస్థితి మరో వారం రోజులు కొనసాగితే జీడి, మామిడి పంటలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని అన్నారు. మామిడి పంటపై తీవ్ర ప్రభావం ఉంటుందని ఆమె తెలిపారు.

CHANGE OF NAME

I **NEYYALA BEHARA JAGANNADH** (New Name) S/o BHIKARI BEHARA previously called **BEHARA JAGANNATH** (old Name), Resident of Pedda street, Kesaripada post,Kanchili, Yekkala, Srikakulam Dist, Andhra Pradesh-532291.
Now changed my name from **BEHARA JAGANNATH** (Old Name) to **NEYYALA BEHARA JAGANNADH** (New Name) for all purpose

ఐఆర్‌సిటిసి ప్రత్యేక ఎయిర్ ప్యాకేజీలు

ప్రజాశక్తి - ఆమదాలవలస

ఐఆర్‌సిటిసి టూరిజంలో ప్రత్యేక ఎయిర్ ప్యాకేజీలు కల్పించనున్నట్లు ఐఆర్‌సిటిసి టూరిజం మానిటర్ కె.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు ఆరు రాత్రులు, ఏడు పగలు ఎయిర్ ప్యాకేజీ కింద కేరళ నగరంతో పాటు కొచ్చి, డచ్ ప్యాలెస్, సెయింట్ ఫ్రాన్సిస్ చర్చి, సాంటర్ క్రాస్ బాసిలిక, మున్నార్, కొమరం, అలీఫ్, తెక్కడి పెరియర్ వన్యప్రాణుల అభయారణ్యం, ప్లాంటేషన్‌తో పాటు త్రివేంద్రంలోని పద్మనాభ స్వామి ఆలయం, అజీమల ఆలయం కోవలం బీచ్ తదితర సుందరమైన నగరాలు, ఆలయాలు చూపించనున్నట్లు తెలిపారు. ఈ ఏడు రోజులకు ఒకరికి రూ.64,520, ఇద్దరికి రూ.45,670, ముగ్గురికి రూ.42,890 వసూలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

విశాఖపట్నంలో బయలుదేరిన నుంచి తిరిగి వచ్చేంత వరకు మొత్తం ఖర్చు ఐఆర్‌సిటిసినే భరిస్తుందని తెలిపారు. మ్యాజికల్ మేఘాలయ ఆరు రాత్రులు, ఏడు పగలు ఫిబ్రవరి 12 నుంచి 18వ తేదీ వరకు పలు పుణ్యక్షేత్రాల సందర్శనకు ప్రత్యేక ఎయిర్ ప్యాకేజీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేఘాలయలో గౌహతిలో కామాఖ్య టెంపుల్, బాలాజీ టెంపుల్, చిరపుంజి జలపాతం, గుహలో, ఎలిఫెంటా జలపాతం, లివింగ్ రూట్ బిజీ డాకి సరస్సు, నేషనల్ పార్కుతో పాటు పలు పుణ్యక్షేత్రాలు చూపించనున్నట్లు వివరించారు. ఈ ఎయిర్ ప్యాకేజ్ విశాఖపట్నం నుంచి ప్రారంభమవుతాయని వివరించారు. ఈ ఏడు రోజుల టూర్ కోసం ఒకరికి రూ.63,635, ఇద్దరికి రూ.46,085, ముగ్గురికి రూ.44,205 నిర్ణయించనున్నట్లు తెలిపారు. ఈ ఎయిర్ ప్యాకేజీలో హోటల్ వసతి, అల్పాహారం, భోజన సదుపాయం, ఎసి వాహనాల్లో సందర్శనా స్థలాలకు తీసుకువెళ్లడం ఐఆర్‌సిటిసిదే బాధ్యత అని తెలిపారు. ప్రయాణ బీమా సదుపాయం కూడా ఉందని పేర్కొన్నారు. మిగతా వివరాల కోసం చందన్ కుమార్ 928103074, వెంకటేశ్వరరావు 9550166168, సాయిప్రసాద్ 9281495847 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

IN THE HONOURBLE COURT OF THE JUNIOR CIVIL JUDGE, NARASANNAPETA O.S. NO. 11/2023.

Between:-
Canara Bank, (the then Syndicate Bank) Narasannapeta, Represented by its branch Manager, Narasannapeta town, Narasannapeta post & mandal, Srikakulam district .....Plaintiff.
And:-
1. Ippili Pallavi,
2. Rondla Ramakrishna Reddy, ...Defendants

NOTICE

Rondla Ramakrishna Reddy, S/o Rondla Srinivasa Reddy, R/o D. No. 2-58, Uppalapadu village, Guntur-532613. ....defendant No. 2.

Whereas plaintiff bank has instituted the above suit/application filed an against you for recovery of your loan amount. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed, and able to answer all questions relating to the suit, or who shall be accompanied by some person able to answer all such questions on the **27-01-2025 at 10-30 a.m.,** failing which the suit/application will be disposed of ex-party.

IPPILI TATA
ADVOCATE FOR PLAINTIFF,
NARASANNAPETA.

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, సోంపేట
O.S 10/2022

వడ్డాది కొల్లి రథో .....వాది
మరియు
నీలాపు గణపతి రెడ్డి .....ప్రతివాది
దావా సమన్

To,
నీలాపు గణపతి రెడ్డి, S/o దానయ్య రెడ్డి, వయస్సు 49 సంll, వ్యాపారం, డోర్ నెం. 3-5-98, కాశీబుగ్గ గ్రామం & పోస్టు, పలాస మండలం శ్రీకాకుళం జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు పలుమార్లు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా నోటీసులు పంపించననూ ఉద్దేశపూర్వకంగా పుచ్చుకోకుండా తప్పించుకుంటూయున్నారు. గాన మీ హాజరు కొరకు పై కోర్టువారు పై దావాను తే 10-01-2025 దీన వాయిదా వేసి ఈ పేపరు ప్రకటన మూలంగా నోటీసులు జారీ చేసియున్నారు. కావున పై తెల్పిన **తే10-01-2025 దీన ఉదయం గంll 10-30 నిll లకు** మీరు పై కోర్టు నందు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేమపణలు తెలియజేసుకోవలెను. లేని పక్షమున దావా విచారించి మీ పరోక్షమున తీర్మానించబడును అని యిందు మూలంగా తెలియజేయడమైనది.

(మహారాజశ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)
శిలగాన భాస్కరరావు
న్యాయవాది, సోంపేట.

IN THE HONOURBLE COURT OF THE JUNIOR CIVIL JUDGE, NARASANNAPETA O.S. NO. 101/2022.

Between:
Canara Bank, Narasannapeta, Represented by its branch Manager, Narasannapeta town, Narasannapeta post & mandal, Srikakulam district .....Plaintiff.
And:
1. Korni Suryakumry.
2. Chigirivalasa Rajarao (Died)
3. Korni Mohini .....Defendants.

NOTICE

1. Korni Surya Kumary, D/o Kameswarao, Business, R/o D. No. 5-5- 26, Mangala Veedhi, Kotabommali village & post, & mandal, Srikakulam District- 532195. ...... defendant No.1
3. Korni Mohini, D/o late Chigirivalsa Rajarao, W/o Korni Kameswararao, R/o Kancharapalem Visakhapatnam-530008, Phone No. 9666034979.
Proposed Defendant No. 3

Whereas plaintiff bank has instituted the above suit/application filed an against you for recovery of your loan amount. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed, and able to answer all questions relating to the suit, or who shall be accompanied by some person able to answer all such questions on the **08-01-2024 at 10-30 a.m.,** failing which the suit/application will be disposed of ex-party.

IPPILI TATA
ADVOCATE FOR PLAINTIFF,
NARASANNAPETA.

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి

రణస్థలం : శిక్షణలో మాట్లాడుతున్న ఎంఇఒ త్రినాథరావు

లావేరు : శిక్షణలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- కవిటి

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని, దానిలో యాజమాన్య కమిటీలు కీలకపాత్ర పోషించాలని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ సూచించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లకు మండల స్థాయిలో గురువారం ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. అందరి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిద్దామన్నారు. ఎంఇఒలు ధనుంజయ మజ్జి, చిట్టిబాబు మాట్లాడుతూ బడిఈడు పిల్లలు బడిలో చేరేలా చర్యలు తీసుకోవాలని, మధ్యాహ్న భోజన పథకం అమలు పరిశీలన, విరాళాల సేకరణ, నిధుల వినియోగం, బాలల రక్షణ, సోషల్ ఆడిట్, మౌలిక వసతుల కల్పనలో యాజమాన్య కమిటీ కీలక పాత్ర పోషించాలని సూచించారు. త్రిలోచన బిశాయి, సీతం నాయుడు, మనోజ్, భారతి రిసోర్స్‌పర్సన్లుగా వ్యవహరించారు.

పలాస : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎంఇఒలు సిహెచ్.శ్రీనివాసరావు, చెరుకుపల్లి సత్యం అన్నారు. కాశీబుగ్గ సాయి కాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్లలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రేమ్‌చంద్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.చిన్నంనాయుడు, టి.హేమారావు, వీర్రాజు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ పోతనపల్లి బాలరాజు, శివ పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండలంలోని చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్‌ఎంసి చైర్మన్లకు, ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఇఒలు ఎస్.దేవేంద్రరావు, పద్మనాభరావు, ప్రధానోపాధ్యాయులు గణపతిరావు, రిసోర్స్ పర్సన్లు కె. రమేష్, టి.ఎస్.ఆచారి, డి.తారకేశ్వరరావు, చినబాబు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : విద్యా కమిటీ చైర్మన్లు పాఠశాలలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు వారధిగా ఉండాలని ఎంఇఒలు కె.అప్పారావు, ఎస్.విశ్వనాథ్‌లు అన్నారు. ఈ మేరకు మండల రిసోర్స్ కేంద్ర ఆవరణలో హెచ్‌ఎంలకు, విద్యాకమిటీ చైర్మన్లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్‌పి కె.సాయిరాం, డిఆర్‌పిలు బి.శంకరం, బి.సత్యానందం, కె.చంద్రశేఖర్, జి.వెంకటరమణ, బి.దొరబాబు పాల్గొన్నారు.

నందిగాం : పాఠశాల అభివృద్ధికి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్లు శ్రద్ధ తీసుకోవాలని ఎంఇఒలు జి.నరసింహులు, చిన్నారావులు అన్నారు. మండల రిసోర్స్ కేంద్ర ఆవరణలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్లకు, హెచ్‌ఎంలకు శిక్షణ ఇచ్చారు.

కొత్తూరు : విద్యార్థుల అభివృద్ధికి విద్యా కమిటీ చైర్మన్లు కీలకపాత్ర వహించాలని వైస్ ఎంపిపి లోతుగడ్డ తులసీ వరప్రసాదరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో హెచ్‌ఎంలకు, విద్యా కమిటీ చైర్మన్లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావు, డిఆర్‌పిలు సత్యనారాయణ, నారాయణరావు, వరదరాజులు, రమేష్ పాల్గొన్నారు.

సోంపేట : శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని ఎంఇఒ జోరాడు కోరారు. సోంపేట ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లకు శిక్షణ ఇచ్చారు. న విధులు బాధ్యతలు, సామాజిక తనిఖీ, విద్యార్థుల హక్కులు పరిరక్షణ, పాఠశాల విద్యా ప్రణాళికను రూపొందించడం, మధ్యాహ్నం భోజన పథక పర్యవేక్షణ వంటి అంశాలపై రిసోర్స్‌పర్సన్లు బెహర వేణుగోపాల్, రమేష్ కుమార్ పాణిగ్రాహి, ఏదూరు దాలిబందు శిక్షణ ఇచ్చారు. ప్రిన్సిపాల్ చిన్నాజీవర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రణస్థలం: మండలంలోని పాఠశాల ఎస్‌ఎంసిలకు, హెచ్‌ఎంలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంఇఒలు ఎ.త్రినాథరావు, బి.లావణ్య ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. వీరికి రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన రిసోర్స్‌పర్సన్స్ బి.రాజేశ్వరరావు, సిహెచ్ కోటేశ్వరరావు, ఎస్.బాస్కరరావు ఎస్‌ఎంసిల విధులు, బాధ్యతలు, బాలలహక్కుల పరిరక్షణ, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠశాల సామాజిక తనిఖీ విధానం, పాఠశాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల అమలుకు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ప్రధాన భూమిక నిర్వహించాలని అవగాహన కల్పించారు.

పొందూరు: స్థానిక ఎంఆర్‌సిలో ఎస్‌ఎంసి చైర్మన్లు, హెచ్‌ఎంలకు ఎఎంఒ పి.ప్రభాకరరావు, ఎంఇఒలు రాజేంద్రప్రసాద్, రాజారావు ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలల అభివృద్ధిలో ఎస్‌ఎంసి చైర్మన్లు బాధ్యత తీసుకోవాలన్నారు. శిక్షణా కార్యక్రమానికి డిఆర్‌పిలుగా జి.మధుబాబు, పి.తేజేశ్వరరావు, జి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

బూర్జ: స్థానిక పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు, కన్వీనర్లకు ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. పాఠశాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం, బాలల హక్కులు పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎస్.ఎం.సుందరరావు, ప్రధానోపాధ్యాయులు, చైర్మన్లు పాల్గొన్నారు.

లావేరు: లావేరులో 85 పాఠశాలల కమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులకు ఎంఇఒ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో కో-ఆర్డినేటర్లు గౌరీశంకర్, పి.రమణమూర్తి, లక్ష్మణరావులు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసిలు చైర్మన్‌లు, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, లావేరు హెచ్‌ఎం పి.జగన్నాధరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కవిటి : మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అశోక్

బూర్జ : శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు, ఎస్‌ఎంసి చైర్మన్లు

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

మెళియాపుట్టి: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మండలంలోని కరజాడ- కేసుపురం, టకోయి-గాతలవలస పరిధిలో ఉపాధి హామీ నిధులు రూ.2 కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోవడంతో గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోలేదన్నారు. పల్లె పండగ ద్వారా ప్రాధాన్యత క్రమంలో రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పంచా యతీరాజ్ డిఇ రెడ్డి చింతల శివప్రసాద్, ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా, గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్‌గౌడ, మాజీ ఎంపిపి ఎస్.మోహనరావు, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వర్క్‌షాపులో మాట్లాడుతున్న బ్యాంకు అధికారులు

బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన అవసరం

పొందూరు: ప్రతిఒక్కరూ బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా అసిస్టెంట్ లీడ్ బ్యాంకు మేనేజర్ కె.ఉమాశంకర్ అన్నారు. మండలంలోని బురిడి కంచరాంలో గురువారం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో ఆర్‌బిఐ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తప్పనిసరిగా బ్యాంకింగ్ ఫోల్డర్‌లో చేర్చబడి ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని అన్నారు. బ్యాంకింగ్ సేవలను తెలివిగా ఉపయోగించాలన్నారు. ఎస్ఐ వి.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లోలుగు యూనియన్ బ్యాంకు మేనేజర్ డి.మదన్ మోహన్‌నాయుడు, రిసోర్స్‌పర్సన్లు ఎస్.హరిబాబు, ఎ.హరనాథ్, ట్రైనర్ డి.లక్ష్మణరావు, కో-ఆర్డినేటర్, జి.రమణమూర్తి పాల్గొన్నారు.

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

ఆమదాలవలస: రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనర్లు అందరూ ఫిబ్రవరి 28లోగా జీవన ప్రమాణ ధ్రువ పత్రాలు (లైఫ్ సర్టిఫికెట్లు) సమర్పించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి జనార్ధనరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనర్లు అందరూ పట్టణంలోని సబ్ ట్రెజరీ కార్యాలయంలోగాని నెట్ సెంటర్, మొబైల్ ద్వారాగాని జనవరి ఒకటో తేదీ నుంచి వచ్చే నెల ఫిబ్రవరి 28లోగా జీవన ప్రమాణ ధ్రువపత్రాలను (లైఫ్ సర్టిఫికెట్లు) సమర్పించాలని తెలిపారు. పెన్షనర్ల సంఘం అభ్యర్థన మేరకు సబ్‌ట్రెజరీ అధికారి ఎస్.సువర్ణ రాజు వృద్ధ పెన్షనర్ల సౌకర్యార్థం సబ్ ట్రెజరీ కార్యాలయం కింద గదిలో లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారని ఈ అవకాశాన్ని పెన్షనర్లు అందరూ వినియోగించుకోవాలని కోరారు.

నేడు గ్రిగ్స్ పోటీలు ప్రారంభం

పోలాకి : మండలంలోని మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం నియోజకవర్గస్థాయి గ్రిగ్స్ క్రీడా పోటీలు శుక్రవారం నుంచి నిర్వహించినట్లు ప్రదానోపాద్యాయిలు రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలు బాల, బాలికలకు జూనియర్స్, సీనియర్స్ విభాగంలో నిర్వహిస్తామన్నారు. 3న బాయ్స్ సీనియర్స్ అండ్ జూనియర్స్‌కు కబాడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్ బ్యాట్మెంటన్, టెన్నికాయిట్ క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. 4న బాయ్స్‌కు సీనియర్స్ అండ్ జూనియర్స్ విభాగంలో అథ్లెటిక్స్‌లో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. 6న బాలికలకు జూనియర్స్, సీనియర్స్ విభాగంలో కబాడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్ బ్యాట్మెంటన్, టెన్నికాయిట్ క్రీడలు నిర్వహిస్తామన్నారు. బాలికలకు జూనియర్స్, సీనియర్ విభాగంలో అథ్లెటిక్స్‌లో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ విషయాన్ని వ్యాయామ ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని కోరారు.

సిఎస్‌ను కలిసిన వెంకట సత్యనారాయణ

ఆమదాలవలస: నూతనంగా నియమించబడ్డ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూన వెంకట సత్యనారాయణ విజయవాడలోని వెలగపూడి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సచివాలయ, గ్రామ వార్డు ప్రభుత్వ ఉద్యోగుల కేలండర్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, కృష్ణా జిల్లా అధ్యక్షులు గోపీచంద్, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు నవీన్, సంఘ ముఖ్య నాయకులు గోపీనాథ్, మురళీ, ఇమ్రాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ఆర్‌డిఒ వెంకటేష్

ఎయిర్‌పోర్టు నిర్మాణానికి స్థల పరిశీలన

సోంపేట : కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని పలాస ఆర్‌డిఒ జి.వెంకటేష్ గురువారం పరిశీలించారు. మండలంలోని లక్కవరం, పలాసపురం, కొర్లం, బారువ పరిసర ప్రాంతాల్లో స్థలాన్ని పరిశీలించారు. ఆయనతోపాటు తహశీల్దార్ అప్పలస్వామి, విలేజ్ సర్వేయర్లు శశిభూషణ్, కుమారి ఉన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిపి దాసు

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- సోంపేట

సోంపేట పట్టణంలోని సంస్కార భారతి విద్యాసంస్థల్లో జనవరి 4న సద్గురు త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు, నిమ్మన పురుషోత్తం భాగవతార్ సంస్మరణ సభను నిర్వహిస్తున్నామని, దీనిని విజయవంతం చేయాలని ఎంపిపి నిమ్మన దాసు కోరారు. ఈ మేరకు పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్కార భారతి కళావేదికలో నిర్వహించనున్న సంగీత విభావరిని విజయవంతం చేయాలని కోరారు. బొంతల కోటి కృష్ణారావు, నిమ్మన పార్వతీశం, వుట్ల రాంప్రసాద్, ఎన్ని దేవరాజుల గోష్టి ఆధ్వర్యాన నిర్వహిస్తామన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

టెక్కలి రూరల్ : టెక్కలి చేరి వీధి నుంచి ఇందిరాగాంధీ కూడలి వరకు రోడ్డుకి ఇరువైపులా గల బడ్డీ షాపులు, ఇళ్లు, కిరాణా షాపులు, మెకానిక్ షాపులు, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అర్బన్ సిఐ అంబటి విజయకుమార్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా రోడ్లపై వాహనాలను నిలుపుదల చేయరాదన్నారు. ఈయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

అధ్యాపకుల్లేని కళాశాలలు ఎందుకు..?

అసెంబ్లీలో ప్రస్తావిస్తా
ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో అధ్యాపకులు లేకుండా విద్యాబోధన ఎలా చేపడుతున్నారని ఎమ్మెల్యే కూన రవికుమార్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మెల్యే రవికుమార్ స్వగృహం వద్ద డివిఇఒ ఎస్.తవిటినాయుడుతో జూనియర్ కళాశాలల విభాగంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని ఎమ్మెల్యే డివిఇఒను ఆదేశించారు. అలాగే జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల వివరాలపై ఆయన ప్రశ్నించగా జిల్లాలో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉందని డివిఇఒ ఎమ్మెల్యేకు వివరించారు. జిల్లాలో ఉన్న 38 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు సంబంధించి నివగాం, ఎల్‌ఎన్‌పేట, నందిగాం, గోవిందపురం, కొయ్యాం గ్రామాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరు చేసినప్పటికీ ఇప్పటివరకు అధ్యాపకులు, సిబ్బందిని ప్రభుత్వం మంజూరు చేయలేదని ఆయన తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ కళాశాల మంజూరు చేసి సిబ్బందిని నియమించకపోవడం ఏమిటని ఇలా అయితే విద్యార్థుల భవిష్యత్ ఏమవుతుందని ప్రశ్నించారు. మిగిలిన కళాశాలలో కూడా అధ్యాపకుల కొరత ఉన్నట్లు జిల్లా అధికారులు ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకెళ్లడం లేదని ప్రశ్నించారు. తక్షణమే జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించిన అధ్యాపకుల భర్తీ, సిబ్బంది కొరత, వసతి సముదాయాల ఏర్పాటుపై నివేదికలు రూపొందించి అందిస్తే శాసనసభ సమావేశంలో ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు.

డివిఇఒను వివరాలు అడిగి తెలుసుకుంటున్న రవికుమార్

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శిరీష

పాఠశాలల అభివృద్ధికి కృషి

వజ్రపుకొత్తూరు: పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మండలంలోని అక్కుపల్లి పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అదనపు పాఠశాల భవనాల శ్లాబ్ నిర్మాణాలకు గురువారం శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా మండల టిడిపి అధ్యక్షులు సూరాడ మోహనరావు, స్థానిక శ్రీరామ సేవా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో మంజూరైన నాడు-నేడు పనుల్లో అవకతవకులు చోటు చేసుకున్నాయని, ఈ పనులపై విచారణ చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన స్పందించారు. లిఖితపూర్వక ఫిర్యాదు చేస్తే నెల రోజుల్లో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని అన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో అవనీతికి ఎక్కడా ఆస్కారం లేదని స్పష్టం చేశారు. సమావేశంలో హెచ్‌ఎం డొక్కరి జనార్ధన, మాజీ ఎంపిపి సూరాడ భారతి, మాజీ సర్పంచ్‌లు లండ రామలింగం, ఎం.శాంతమూర్తి పాల్గొన్నారు.

అప్పుల ద్వారా సంపద సృష్టిస్తున్న చంద్రబాబు

వైసిపి సమన్వయకర్త
రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానంటూ బీరాలు పలికి ఎన్నికల్లో ఓట్లు దండుకున్న చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే లక్ష కోట్లు అప్పు చేశారని, తాజాగా ఎపిఎండిసి ద్వారా రూ.5వేల కోట్లు అప్పు చేయడానికి కార్పొరేషన్‌కు అనుమతి మంజూరు చేశారని నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని బొడ్డేపల్లి పేటలో ఉన్న జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2019 - 24 మధ్య జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కార్పొరేషన్ల ద్వారా లక్షల కోట్లు అప్పులు తెచ్చారని ఊరూరా తిరిగి విష ప్రచారం చేసిన చంద్రబాబు ఇప్పుడు వారం రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా రూ.5 వేల కోట్లు అప్పు చేయమని జిఒ నెంబర్ 97 ద్వారా 26-12-2024న సంస్థకు చంద్రబాబు అనుమతులు జారీ చేశారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కటి కూడా నెరవేర్చకుండా ఆదాయాన్ని అంతా అమరావతిలో పెట్టి చంద్రబాబు తన రియల్ ఎస్టేట్ సామ్రాజ్యాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారని రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు విజనరిని రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మిన మేధావులు, విద్యావంతులు ఇప్పటికైనా కళ్లు తెరిచి చంద్రబాబు మోసాన్ని గ్రహించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఇంటెలెక్చుయల్ విభాగం అధ్యక్షులు కొప్పుల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సమన్వయకర్త రవికుమార్

గుండెపోటుతో క్లీనర్ మృతి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

జార్కాండ్ రాష్ట్రం చిత్ర జిల్లా ఉస్య గ్రామానికి చెందిన జుబీర్ అన్సారీ (23) గురువారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందాడు. జె.ఆర్.పురం ఎస్ఐ చిరంజీవి వివరాల మేరకు జంసాద్పూర్ నుంచి బెంగుళూర్ వెళ్తున్న లారీ తెల్లవారి 2 గంటల సమయంలో నిద్ర రావటంతో పైడిభీమవరం సాహు ధాబా వద్ద నిద్రించి మూడు గంటల సమయంలో డ్రైవర్ శ్యాంసుందర్ మెహత, క్లినర్ అన్సారీలు టీ తాగి బయలు దేరారు. క్లినర్ లారీ తీసే సమయంలో గుండెపోటు రావటంతో అక్కడకక్కడే మృతి చెందాడు. పోస్ట్‌మార్టం నిమిత్తం సర్వజన ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. డ్రైవర్ శ్యాంసుందర్ మెహత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ

టెక్కలి రూరల్: టెక్కలి ఇందిరాగాంధీ కూడలి సమీపంలో గురువారం విద్యుత్ స్తంభాన్ని లారీ ఢీకొంది. ఓ కిరాణా దుకాణానికి సంబంధించిన గోడౌన్లకు సరుకులు తీసుకువెళ్తున్న లారీ అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో తీగలు తెగి కిందపడిపోయాయి. అయితే ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ క్రమంలో దుకాణ యజమాని, డ్రైవర్లతో స్థానికులు వాగ్వాదానికి దిగారు.

పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న ఇఒ మోహన్‌బాబు

తాగునీటి మోటారు ఏర్పాటు

ప్రజాశక్తి- పొందూరు

మండల కేంద్రంలోని పైడికొండ సమీపంలో గల హౌసింగ్ కాలనీకి గురువారం మోటారుతో పాటు తాగునీటి పైప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. పైడికొండ వద్ద కాలనీ ఏర్పాటైనా తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామంటూ ఇటీవల ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి కాలనీవాసులు తీసుకువచ్చారు. దీంతో త్వరితగతిన తాగునీటి పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయాలంటూ ఇఒ మోహన్‌బాబును ఆయన ఆదేశించారు. దీంతో పంచాయతీ నిధులతో తాగునీటి మోటార్, పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయడంపై కాలనీవాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అలాగే వాండ్రంగ కూడలిలో తాగునీటి పైప్‌లైన్ పాడైపోవడంతో పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టారు. ఈ పనులను టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్, ఇఒ మోహన్ బాబులు పర్యవేక్షించారు.

వినికిడి యంత్రాన్ని అందజేస్తున్న డాక్టర్ సింధూర

వినికిడి పరికరం అందజేత

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలోని గుమ్మడం గ్రామానికి చెందిన నారాయణరావు, మంగమ్మల కుమార్తె కీర్తనకు పుట్టుకతో వినికిడి లోపం ఉంది. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు కావడం వల్ల ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఆమెకు వైద్య పరీక్షలు చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఇబ్బంది పడుతున్నారు. వారి పరిస్థితిని తెలుసుకున్న రెడ్‌క్రాస్ సభ్యుడు నంది ఉమాశంకర్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో లయన్స్ క్లబ్ సెంట్రల్ కార్యదర్శి డా.పైడి సింధూరతో మాట్లాడి ఆమెకు వైద్య పరీక్షలు జరిపించారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో వినికిడి యంత్రాన్ని కొనుగోలు చేసి గురువారం చిన్నారి కీర్తనకు నగరంలోని శాంతా కళ్యాణ్ అనురాగ నిలయంలో అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహనరావు, లైన్స్‌క్లబ్ సెంట్రల్ కార్యదర్శి డా.పైడి. సింధూర తదితరులు పాల్గొన్నారు.

జాగృతి కేలండర్ ఆవిష్కరణ

సోంపేట : కొర్లం జాగృతి స్వచ్ఛంద సంస్థ ఏటా ముద్రిస్తున్న వార్షిక కేలండర్‌ను కలెక్టరేట్‌లో జెసి ఫర్మాన్ అహ్మద్‌కాన్ గురువారం ఆవిష్కరించారు. జాగృతి అధ్యక్షుడు రామ్ బొడ్డు గణపతి సంస్థ ద్వారా చేస్తున్న సేవలను జెసికి వివరించారు. కేలండర్ పరిశీలించిన జెసి జాగృతి సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు.

రజక కార్పొరేషన్ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో దుర్గారావు

ప్రజాశక్తి- రణస్థలం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా మండల కేంద్రానికి చెందిన గురజాపు రాము ప్రమాణం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం విజయవాడ బిసి భవనం గొల్లపూడి రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఎమ్మెల్యే గల్లా మాధవి, రజక కార్పొరేషన్ చైర్మన్ సి.సావిత్రి సమక్షంలో గురువారం జరిగింది. ధర్మవరపు శంకర్, సోపేటి రామారావు, జొన్నాడ భాస్కర్, దమరసింగ్ మహాలక్ముడు, యల్లాజీ శంకర్, కొండబాబు పాల్గొన్నారు.

పలాస : రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా డాక్టర్ వి.దుర్గారావు విజయవాడ బిసి భవనం గొల్లపూడి రాష్ట్ర కార్యాలయంలో గురువారం ప్రమాణస్వీకారం చేశారు. అక్కడి ఎమ్మెల్యే గల్లా మాధవి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ సి.సావిత్రి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రజకుల కోసం ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తూ వారి అభ్యున్నతికి చేసిన కృషికి ఈ పదవిని కూటమి ప్రభుత్వం కట్టబెట్టిందన్నారు. రజకుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

సేవారంగాల్లో విద్యార్థులు రాణించాలి

మాట్లాడుతున్న భారతీ లక్ష్మి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వ్యవసాయ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు నిరంతరాయంగా రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయాల్సి ఉంటుందని, అందువల్ల వృత్తితో పాటు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని నైర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.భారతీ లక్ష్మి పేర్కొన్నారు. గురువారం మన్నయ్యపేటలో నిర్వహించిన జాతీయ సేవాశిబిరం ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థి దశలోనే యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. ప్రజలకు చేరువై మన్ననలు పొందాలన్నారు. కార్యక్రమంలో నెహ్రూ యువక కేంద్రం సమన్వయాధికారి కె.వెంకట్ ఉజ్వల్ హాజరై మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ శిబిరంలో యువత నాయకత్వ లక్షణాలు గుర్తింపు తెస్తాయన్నారు. ప్రజలతో మమేకం కావడంతో పాటు వారి కష్ట సుఖాలను తెలుసుకోగలుగుతారన్నారు. ప్రతి విద్యార్థి తమ గమ్యాన్ని నిర్ధేశించుకోవాలన్నారు. జిల్లా ఉద్యానశాఖాధికారి ఆర్‌వి ప్రసాదరావు మాట్లాడుతూ యవ్వనం తిరిగి రాదని, యువత అలవోకగా అనేక అంశాలు నేర్చుకునేందుకు వీలుందన్నారు. పుస్తకాలకు, తరగతి గదులకే పరిమితమై విద్యార్థులు ఉండకూడదని, బాహ్య ప్రపంచం గుర్తించి అన్వేషణ ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జోగినాయుడు, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎస్.గోవిందరావు, డాక్టర్ బి.స్పందన, గ్రామస్తులు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ సేవలంది ంచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు , జ్ఞాపికలను అందజేశారు.

5న 'చౌదరి' ఆత్మీయ అభినందన సభ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వాణిజ్య పన్నులశాఖలో గూడ్స్ సర్వీస్ టాక్స్ అధికారిగా, ఎపి ఎన్‌జిఒ గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన చౌదరి పురుషోత్తం నాయుడు ఆత్మీయ అభినందన సభ ఈనెల 5న నగరంలోని బృందావన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఎపిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఎన్‌జిఒ హోంలో జిల్లా కార్యవర్గ సమావేశం అనంతరం విలేకర్లతో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కెవి శివారెడ్డి, నూతన ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ హాజరుకానున్నట్లు తెలిపారు. శివారెడ్డి అధ్యక్షతన చేపట్టనున్న సభకు ఆహ్వానకమిటీ తరపున జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటు పురుషోత్తం నాయుడు తల్లిదండ్రులు చౌదరి తేజేశ్వరరావు, సంపూర్ణమ్మలు హాజరు కానున్నట్టు తెలిపారు. వారితో పాటు మాజీ స్పీకరు కావలి ప్రతిభా భారతి, మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, జిల్లాలోని శాసన సభ్యులు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎపిఎన్‌జిఒ సంఘం పూర్వపు నాయకులు హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న హనుమంతు సాయిరాం

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ఆమదాలవలస: పట్టణంలోని 33/11 కె.వి సబ్‌స్టేషన్ పరిధిలో 11 కెవి మెట్టక్కివలస టౌన్- 2 ఫీడర్ పరిధిలో మరమ్మతులు, చెట్టు కొమ్మలు తొలగించుట కారణంగా ఈ నెల 3న శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మెట్టక్కివలస, అమ్మానగర్, కుప్పిలివారి వీధి, ఊసవానిపేట, అలమాజీపేట, వాటర్ పంపు తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

పాతపట్నం : ఎన్ఎస్ 326 నూతనంగానిర్మిస్తున్న ఫ్లైఓవర్ వద్ద రోడ్డు క్రాసింగ్ పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని టెక్కలి విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. బూరగాం, కాగువాడ, కొరసవాడ, బోరుభద్ర, గురండి, భగదల, గోపాలపురం, సీతారాంపల్లి, చంగుడి, సరాలి, తిడ్డిమి, రంకిని, దాసుపురం, సూర్యనారాయణపురం గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

అవగాహన కల్పిస్తున్న జగన్

'108' సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి- పలాస

పలాస సామాజిక ఆస్పత్రి ఆవరణలో 108 సిబ్బందికి గురువారం శిక్షణా తరగతులు నిర్వహించారు. సంస్థలో పనిచేస్తున్న 108 సిబ్బందికి నూతన పోకడలకు అనుగుణంగా జిల్లా ఎఇఎంఎస్ జగన్ పర్యవేక్షణలో ఒజెటి నెయ్యిల కృష్ణ శిక్షణనిచ్చారు. గర్భిణుల ప్రస్తావ సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నవజాత శిశువులకు ప్రథమ చికిత్స ఎస్‌యుఆర్ డాక్యుమెంటేషన్ 108 అంబులెన్స్‌లో ఉండే పరికరాలు, మందులు వాటి ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- రణస్థలం

మండలంలోని కోష్ట గ్రామం నారాయణ స్కూల్‌లో మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు చేతులమీదుగా ఈ నెల 5న జరగబోయే హైందవ శంఖారావం పోస్టర్ ఆవిష్కరణ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల రక్షణ కోసం హిందువులు పెద్దఎత్తున విజయవాడలో జరగబోయే హైందవ శంఖారావానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి బి.చిన్నం నాయుడు, ఎపియుఎస్ మండల అధ్యక్షులు జి.చిన్ని కృష్ణం నాయుడు, ఆపస్ నాయకులు, నారాయణ స్కూల్ కరస్పాండెంట్ కెల్ల గోవింద, కెల్ల వెంకటరమణ, నారాయణ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు పరిశీలన

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని పల్లివూరు పంచాయతీ హుకుంపేటలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను టిడిపి మండల నాయకులు వంక రామారావు గురువారం పరిశీలించారు. పల్లె పండగలో భాగంగా రూ.3.57 వేలతో 125 మీటర్ల పొడవు ఉన్న రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. టిడిపి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రాధాన్యాతాక్రమంలో అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి మాజీ సభ్యులు మరిపింటి పాపారావు, మాజీ సర్పంచ్ పెంటయ్య పాల్గొన్నారు.

రన్నర్‌గా ఇచ్ఛాపురం క్రికెట్ టీం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

హైదరాబాద్‌లో జిఎన్ఆర్ క్రికెట్ అకాడమీలో శాంత క్లాస్ క్రికెట్ కార్నివాల్ అండర్-15 రెడ్‌బాల్ టోర్నమెంట్‌లో ఇచ్ఛాపురం క్రికెట్ టీమ్ రన్నర్స్‌గా నిలిచింది. ఇచ్ఛాపురం ఐసిసి క్రికెట్ క్లబ్ పది రోజులుగా హైదరాబాద్ సజిఎన్ఆర్ క్రికెట్ అకాడమీలో నిర్వహిస్తున్న శాంతా క్లాస్ క్రికెట్ కార్నివాల్ అండర్-15 టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. గురువారం ఇచ్ఛాపురం ఐసిసి క్రికెట్ క్లబ్, స్ట్రెయిట్ డ్రైవ్ క్రికెట్ అకడమీ హైదరాబాద్‌ల మధ్య ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇచ్ఛాపురం క్రికెట్ క్లబ్ 30 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 136 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన స్టేట్ డ్రైవ్ క్రికెట్ అకడమీ జట్టు ఇచ్ఛాపురం జట్టుపై గెలుపొందింది. విజేతలకు జిఎన్ఆర్ సంస్థల అధినేత జి.సాయికిరణ్, జిఎన్ఆర్ క్రికెట్ క్లబ్ డైరెక్టర్ అండ్ చీఫ్ కోచ్ జి.గోపాలరావు బహుమతులు ప్రదానం చేశారు. ఇచ్ఛాపురం క్రికెట్ జట్టుకు పట్టణ వాసులు, అభిమానులు అభినందించారు.

విజేతలుగా నిలిచిన క్రికెట్ టీం

ఆన్‌లైన్‌లో లైఫ్ సర్టిఫికెట్ల నమోదు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్లు జనవరి, ఫిబ్రవరిలో ఎన్ఐసి జీవన్ ప్రమాణ్‌లో సిఎఫ్ఎంఎస్ లాగిన్‌లో నమోదు చేయాలని ఖజానా శాఖ డీడీ రవికుమార్ తెలిపారు. జిల్లా ట్రెజరీ కార్యాలయంలో పెన్షనర్లకు ఎన్ఐసి జీవన్ ప్రమాణ్ యాప్‌పై గురువారం అవగాహన కల్పించారు. ఫిబ్రవరి 28వ తేదీ లోగా నమోదు చేసిన వారికే పెన్షన్ వస్తుందని తెలిపారు. పెన్షనర్ రాష్ట్రంలో ఏ ప్రాంతంలో ఉన్నా సమీప ట్రెజరీలో అందజేయాలన్నారు. పెన్షనర్‌కు ఆండ్రాయిడ్ ఫోన్ ఉంటే, అందులో ఎన్ఐసి జీవన్ ప్రమాణ యాప్, ఆధార్ ఫేస్ రికగ్నైజర్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని ఇంటి వద్దే లైఫ్ సర్టిఫికెట్ సబ్‌మిట్ చేసుకోవచ్చని చెప్పారు. ఉద్యోగం చేస్తూ పెన్షన్ పొందుతున్న వారు, జిఒ 315 ప్రకారం పింఛను పొందుతున్న అవివాహిత, వితంతువు, మైనర్ పెన్షన్, మళ్లీ వివాహం చేసుకున్న వారు నేరుగా సంబంధిత సబ్ ట్రెజరీలో సంప్రదించి లైఫ్ సర్టిఫికెట్‌తో పాటు ఇతర సర్టిఫికెట్లను అందజేయాలని వివరించారు. కార్యక్రమంలో ఎస్‌టిఒలు తులసి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్ఐసిపై అవగాహన కల్పిస్తున్న డీడీ రవికుమార్

పునాదుల కూల్చివేతకు యత్నం

అడ్డుకున్న గ్రామస్తులు

పునాదులను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మండలంలోని యలమంచిలి పంచాయతీ మామిడివానిపేటకు చెందిన ఇరఘట్టపు రజనికి సంబందించిన ఇంటి పునాదులను గురువారం రెవెన్యూ సిబ్బంది ప్రొక్లెయినర్‌తో కూల్చివేసేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద ఎత్తున చేరుకుని అడ్డుకోవడంతో మధ్యలో వదిలి వెళ్లిపోయారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రజినికి మండల రెవెన్యూ అధికారులు జగనన్న ఇంటి పట్టా ఇచ్చి, వెంటనే ఇల్లు నిర్మించాలని అదికారులు అదేశించారు. దీంతో రజని అ స్థలంలో పిల్లర్లతో కూడిన పునాదులు వేసుకుంది. ఇంతలో ఎన్నికలు కోడ్ రావటంతో ఈ సమయంలో ఇల్లు నిర్మాణం చేపటితే బిల్లులు మంజూరు కాలేదు. అక్కడతో ఇల్లు నిర్మాణం చేపట్టలేలేదు. సంక్రాంతి తరువాత ఇల్లు నిర్మాణం పనులు ప్రారంభిస్తానని అనుకున్న సమయంలో ఇప్పుడు రెవెన్యూ అధికారులు పునాదులు ప్రొక్లెయినర్‌తో కూల్చేస్తున్నారు. ఎంత చెప్పినా జగనన్న ఇచ్చిన ఇల్లు పట్టా చూపించిన కనికరించకుండా కూల్చేస్తుండడంతో రజని లబోదిబోమనటంతో ఎంపిటిసి హనుమంతు గోవిందరావు, సర్పంచ్ కవిటి రామరాజు గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితరాలకు అండగా నిలిచారు. ఈ విషయంపై అర్ఐ పవిత్రకు వివరణ కోరగా, రజిని పేరున ఈ జగగన్న లేఅవుట్‌లో పేరు లేకపోవడం వల్లనే ఆ పునాదులను కూల్చివేయాలని సంబందిత విఆర్ఒ దాలెప్పకు ఆదేశాలు ఇచ్చామని అమె తెలిపారు.

'ఐతమ్' అధ్యాపకుల పోస్ట్ డాక్టరేట్ పూర్తి

శ్రీహరి

లోకేష్ రాజు

టెక్కలి రూరల్ : టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీ రింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు అధ్యాపకులు పిహెచ్ అనంతరం చేసే పోస్ట్ డాక్టరేట్ కోర్సులను పూర్తి చేశారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మెకానికల్ విభాగంలో హెచ్ఐడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పల్లి శ్రీహరి 'ఎన్హెన్సింగ్ రెయిల్ వెహికల్ సేఫ్టీ విత్ ఎ-1 డ్రివెన్ కప్లెర్ డైనమిక్స్' అనే అంశంపై ప్రొఫెసర్ సునిల్ కె.శర్మ మార్గదర్శకత్వంలో చేసిన పరిశోధనకు జర్మనీ డ్రెస్టన్ యూనివర్సిటీ ఈ పిడిఎఫ్ డిగ్రీని ప్రదానం చేసిందన్నారు. అలాగే ఇసిఇ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వైశ్యరాజు లోకేష్ రాజు 'సినర్జింగ్ బ్లాక్ చైన్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటి లిజెన్స్ ఫర్ అడ్వాన్స్‌డ్ ఇంటర్నెట్ ఆఫ్ వెకిల్స్ - రోడ్ ట్రాఫిక్ అండ్వెహికల్ హింద్రెన్స్ ఎస్టిమేషన్' అనే అంశంపై ప్రొఫెసర్ శివనేసన్ మార్గదర్శకత్వంలో చేసిన పరిశోధనకు సింగపూర్ యూని వర్సిటీ ఆఫ్ టెక్నాలజీ పిడిఎఫ్ డిగ్రీని తెలిపారు. వీరికి డైరెక్టర్‌తో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, ఆరెండీ డీన్ డాక్టర్ డి.శ్రీరాములు, డాక్టర్ వి.అశోక్‌కుమార్ అభినందించారు.

'మైక్రో ఫైనాన్స్' వలలో పడొద్దు

మాట్లాడుతున్న ఎపిఎం కూర్మారావు

ప్రజాశక్తి- మందస

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా స్వయం శక్తి సంఘాల సభ్యులు మైక్రో ఫైనాన్స్ సంస్థల వలలో పడవద్దని ఐటిడిఎ వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. మండలంలోని కొండలోగాం, కుసుమల పంచాయతీల్లో పర్యటిస్తూ టంగరాపుట్టిలో గురువారం మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్కడ మహిళా సంఘాల స్థితిగతులు తెలుసుకొని కొద్దిమంది సభ్యులు వారి అత్యవసరాల మేరకు మైక్రోఫైనాన్స్ సంస్థల బారిన పడి అధిక వడ్డీలు చెల్లిస్తున్న విషయం తెలుసుకున్నారు. మహిళా సంఘాల్లో అంతర్గత అప్పులకు గతంలో బ్యాంకులు నిరాకరించడం వల్లే మైక్రోఫైనాన్స్ సంస్థలు గ్రామాల్లో అప్పులు ఇస్తున్నాయని సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. వెంటనే స్పందించి అక్కడ నుంచే బ్యాంకు అధికారులకు ఫోన్లో మాట్లాడారు. పేద గిరిజన కుటుంబాలు నివసిస్తున్న ప్రాంతాలపై ఈ మైక్రోఫైనాన్స్ సంస్థలు అధిక వడ్డీలు వసూలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంఎంఎస్ డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు, క్లస్టర్ కో-ఆర్డినేటర్ స్వామినాయుడు, విఒఎలు జగబందు, ఆనంద్ పాల్గొన్నారు.

చీడపీడల నివారణతో దిగుబడి

ప్రజాశక్తి- నందిగాం

రైతులు పెసర, మినుము పంటలపై చీడ పీడల నవారణకు సస్యరక్షణ చర్యలు చేపడితే దిగుబడి పొందవచ్చునని మండల ఎఒ పి.శ్రీకాంత్‌వర్మ అన్నారు ఈ మేరకు మండలంలోని పాలవలస, కాపుతెంబూరు గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.

ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పంటలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, చీడపీడల బారిననప్పుడు మందులు పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో బి.సన్యాసిరావు, డి.శాంతారావు, రఘుపతి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఇఆర్

ఫిబ్రవరి 7న కమ్మసిగడాం జాతర

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

ఉత్తరాంధ్ర ఇలవేల్పు కమ్మ సిగడాం శ్రీ మహాలక్ష్మి తల్లి జాతర ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు మూడురోజులు జరగనుందని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని కమ్మ సిగడాంలోని కళ్యాణ మండపంలో జాతర ఏర్పాట్లుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర సక్రమంగా జరిపించేందుకు కమిటీ సభ్యులు, కమ్మ కుటుంబ సభ్యులు సహకరించాలన్నారు. కల్చరల్ ప్రోగ్రాం, జాతర అభివృద్ధి తదితర పలు అంశాలు చర్చించారు. అనంతరం బిటి రోడ్డు నుంచి మహాలక్ష్మి తల్లి గుడి వరకు సిసి రోడ్డు వేసేందుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెలిచేటి రామకృష్ణ, వి.రాజరవిచంద్ర, వి.తేజ, వి.రాజశేఖర్, మన్నె లక్ష్మీప్రసాద్, వి.మురళీ, వి.సురేష్‌కుమార్, వి.జె.ఎస్.ఎల్.పి.మౌళి, మన్నె కృష్ణానందం, మన్నె తాతీయులు, వి. జగన్నాథరావు, గురాల రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

భూ సమస్యలను పరిష్కరిస్తాం

పలాస: భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేసుకుంటే తక్షణమే భూ సమస్యలను పరిష్కరిస్తామని తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి అన్నారు. మండలంలోని నీలిభద్రలో రెవెన్యూ సదస్సులు పైలెట్ స్కీమ్‌లో భాగంగా గురువారం రైతులతో కలిసి గ్రామ పురవీధుల్లో గురు వారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ మండలంలో భూ సమస్యలపై ఇప్పటికే చాలా ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహి స్తున్నామని చెప్పారు. రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేసు కున్న 45 రోజుల్లో భూ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. ఎవరైనా సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రీ సర్వే డిటి సునంద, మండల సర్వేయర్లు చంద్రశేఖర్, గిరి పాల్గొన్నారు.

'ఛాంపియన్' విద్యార్థుల ప్రతిభ

అభినందిస్తున్న కృష్ణారావు

పలాస: చిత్తూరు జిల్లా తిరుపతిలో రాణిరుద్రమదేవి స్పీడ్ మెడల్ పేరున ఆంధ్రప్రదేశ్ స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ 2024-25 రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో కాశీబుగ్గకు చెందిన 'ఛాంపియన్ స్కూల్'లో చదువుకుంటున్న విద్యార్థులు మూడు పతకాలు సాధించారు. పి.రాఘవి రిలేరేస్లో గోల్డ్ మెడల్ సాధించింది. అట్టాడ అయాన్ 200 మీటర్లు పోటీలో సిల్వర్ మెడల్ సాధించారు. ఎన్.పార్థసాయి 1000, 200 మీటర్లలో బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ముగ్గురు విద్యార్థులకు తమిళనాడు రాష్ట్రం మధురైలో జరిగే సెలెక్షెడ్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైనట్లు నిర్వహాకులు ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గురువారం నిర్వహించిన సభకు పలాస-కాశీబుగ్గ మున్సి పల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు (బుజ్జి) పాల్గొని విద్యా ర్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బోర శిరీష, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.